
పూజలందుకుంటున్న వనదుర్గామాత, క్యూలైన్లో భక్తుల సందడి

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట, జూన్2: ఏడుపాయల వన దుర్గభవానీ మాతను ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యాస్నానాలు చేసి దుర్గమాతను దర్శించుకున్నారు. పలువురు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలానీలాలు, బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. వేదపండితులు శంకరశర్మ, పార్థి వశర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు పూజలు చేశారు. పాపన్నపేట్ ఎస్సై నరేశ్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

నేటి నుంచి పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 2: నేటి నుంచి 13వ తేదీ వరకు పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయి. జిల్లాలో 783 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మెదక్‌లోని ప్రభుత్వ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. హాల్ టికెట్లను www.bse.telanganaa.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ప్రభుత్వ కాలేజీల్లోనే నాణ్యమైన విద్య

అక్కన్నపేటలో విద్యార్థులతో ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి

రామయాంపేట, జూన్ 2: పది పాసైన విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లోనే అడ్మిషన్లు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని లక్ష్మాపూర్, అక్కన్నపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసించి వారు రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్ తీసుకోవాలని, ఫీజుల్లేకుండా నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు తెలిపారు.

మెదక్ చర్చిలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు

దైవ సందేశనిస్తున్న చర్చి ప్రెసీబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య.. ప్రార్థనల్లో భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 2: మెదక్ చర్చిలో భక్తులు, పర్యాటకులు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి ప్రెసీబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య భక్తులకు దైవసందేశం వినిపించారు. ప్రార్థనల్లో పాస్టర్లు విజయ్‌కుమార్, జైపాల్, శ్రీనివాస్, డేవిడ్, చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సువన్ డగ్లస్, జాన్సన్, సంశాన్ సందీప్, జాయ్‌ముర్రే పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుపై హర్షం


మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

పెద్దశంకరంపేట, జూన్2: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై ఎంపీపీ జంగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంబురాలు జరుపుకొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగం రాఘవులు, మాజీ సర్పంచ్ గజవాడ నర్సింహులు, నాయకులు యాకూబ్, పండరి, వెంకయ్య, తదితరులున్నారు.

'అమ్మ ఆదర్శ' పనులు వేగవంతం చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రఫీకున్నీసా

పెద్దశంకరంపేట, జూన్ 2: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో రఫీకున్నీసా తెలిపారు. ఆదివారం పట్టణంలోని బుడాల గల్లీలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న పనులను ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఆమె వెంట హెచ్ఎం స్వప్న, ఈవో వెంకట్రాములు తదితరులున్నారు.

డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నశంకరంపేట, జూన్2: డీసీసీబీ కాలపరిమితి డిపాజిట్లు చేసి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని అసిస్టెంట్ మేనేజర్ అఖిల్ సూచించారు. ఆదివారం చిన్నశంకరంపేటలోని బ్యాంకులో డిపాజిట్ సేకరణను ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, జంగరాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సంగమేశ్వర్, సిబ్బంది ఇస్మాయిల్ సీఈవోలు కృష్ణ, బాలకృష్ణ, భాష, రమేశ్, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

డిపాజిట్ సేకరణ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సింగిల్‌విండో చైర్మన్లు

అమరుల త్యాగాల ఫలమే తెలంగాణ

మెదక్ మున్సిపాలిటీ: జడ్పీ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతా శేఖర్‌గౌడ్


మెదక్ మున్సిపాలిటీ: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్ అర్బన్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఎస్పీ బాలస్వామి

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా అవతరణ వేడుకలు
- జడ్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్
- కలెక్టరేట్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బాలస్వామి

అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని పలువురు ప్రముఖులు తెలిపారు. తెలంగాణ అంటే ఒక అస్తిత్వ పోరాటం, ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం కలిగిన రాష్ట్రమన్నారు. ఎంతోమంది తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్ర సాధనకు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ భవిష్యత్తుకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బలమైన పునాది వేశారన్నారు. పదేండ్లుగా ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ మరింత బలంగా తయారుకావాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణ నేటితో పదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రాష్ట్ర అవతరణ వేడుకలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించి, రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, మెదక్ జిల్లా, జూన్ 2

చేగుంట: రాష్ట్ర అవతరణ సందర్భంగా చేగుంట ఎంపీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్,ఎంపీడీవో చిన్నారెడ్డి


పాపన్నపేట: రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఏడుపాయల్లో పతాకావిష్కరణ చేస్తున్న చైర్మన్ బాలగౌడ్

తూప్రాన్: తూప్రాన్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సతీశ్‌చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్

అల్లాదుర్గంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ సతీశ్

మనోహరాబాద్: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ పురం నవనీతరవి ముదిరాజ్

మెదక్ మున్సిపాలిటీ: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో మొక్క నాటుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

పెద్దశంకరంపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, మండల అధికారులు

నిజాంపేట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సిద్ధిరాములు

చిలిపిచెడ్: చండూర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాజ్‌కుమార్


రామాయంపేట: కోనాపూర్ గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రజనీకుమారి

టేక్మాల్: ఎంపీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ చింత స్వప్నా రవి

శివ్వంపేట: మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, తదితరులు

కొల్చారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మంజులా కాశీనాథ్

వెల్దుర్తి ఎంపీపీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు, నాయకులు

మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం

శివ్వంపేట, జూన్ 2: మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం సాధించడం ఖాయమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు. సర్వేల్లో బీఆర్ఎస్‌ను కావాలని చిన్నగా చూపుతున్నారని, పార్టీ మెదక్‌తోపాటు రాష్ట్రంలో ఐదు స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

శివ్వంపేట, జూన్ 2: చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోమారం సబ్ స్టేషన్‌లో పనిచేసే హన్మకొండ జిల్లాకు చెందిన కనుగంట్ల సుశాంత్ (35) మే 28న బైక్‌పై హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్తున్నాడు. మార్గమధ్యలో చిన్నగొట్టుముక్ల గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాదులోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు.

ఉత్తమ పనితీరుకు సన్మానం

సేవా పతకం అందుకుంటున్న డీఎస్పీ సైదులు

మెదక్ మున్సిపాలిటీ/కొల్చారం: జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన డీఎస్పీ సైదులు, కొల్చారం ఎస్సై గౌస్, తూప్రాన్ ఏఎస్సై మల్లప్ప, అల్లాదుర్గం హెడ్ కానిస్టేబుల్ రవీందర్, ఏఆర్ ఎస్సై అశోక్ (హెడ్ క్వాటర్), ఎండీ షాహెద్‌అలీ (ఏఆర్‌హెచ్‌సీ హెడ్ క్వాటర్), ఎండీ ఫసీయుద్దీన్ (ఏఆర్‌హెచ్‌సీ హెడ్ క్వాటర్)కు ఎస్పీ బాలస్వామి సేవా పతకాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ రాజేశ్, సీఐ సందీప్‌రెడ్డి, ఆర్ఐ నాగేశ్వర్ రావ్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

సేవా పతకం అందుకుంటున్న కొల్చారం ఎస్సై గౌస్

చేగుంట: మెదక్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మోజార్టీతో గెలువాలని కోరుతూ ఆదివారం వెంకట్రామిరెడ్డి నివాసంలో ఆయనను కలిసి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఇబ్రహీంపూర్ ఆలయం ధర్మకర్త కిషన్‌రావు దేశ్‌ముఖ్ అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. వివరాలకు సంప్ర: 8143366630 / 9989554915.
NT-334218

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-AI

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.